విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI TELTEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్   ఆదివారం 8 జూన్ 2025   పేజీలు : 5  వెల : 2.00

## తెలంగాణ కేబినెట్ విస్తరణ
### మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ





తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రేవంత్ కొత్త టీం ఎవరనేది తెలిసే అవకాశం ఉంది.

## ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్‌లో హృదయ విదారకమైన సంఘటన



ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్‌లో అత్యంత దిగ్భ్రాంతికరమైన, హృదయ విదారకమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఆ సంఘటన ప్రజలందిరినీ కదిలించింది. ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఒక భర్త తన భార్యను బహుళ అంతస్తుల భవనం బాల్కనీ నుండి వేలాడదీస్తూ హింసిస్తున్న దృశ్యం పెను సంచలనంగా మారింది. భార్య భర్తల మధ్య తగాదాల నేపథ్యంలో ఆమెను బిల్డింగ్ రెయిలింగ్‌కు వేలాడదీశాడు ఆమె భర్త. ఈ దృశ్యాలన్నీ సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ వీడియోలో భార్య అరుపులు, వేడుకుంటున్న దృశ్యాలు కనిపించాయి.వైరల్ వీడియోలో కనిపించిన బాధిత మహిళ పూర్తిగా నిస్సహాయ స్థితిలో చావుతో పోరాటం చేస్తున్నట్టుగా కనిపిస్తుంది. తన ప్రాణాలను కాపాడుకోవడానికి కష్టపడుతోంది. అదే సమయంలో, అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న ఇతర వ్యక్తులు ఆమె భర్తను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆమెను పైకి లాగమని ఒప్పించే ప్రయత్నం చేశారు. కానీ అతను ఎవరి మాట వినడంలేదు. బాధితురాలు భయంతో అరుస్తూ సహాయం కోసం కేకలు వేస్తుంది. అంతలోనే ఒక గుర్తు తెలియని వ్యక్తి ఈ మొత్తం సంఘటనను మొబైల్ కెమెరాలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.ఆ తర్వాత ఈ వీడియో వేగంగా వైరల్ అయింది. ఈ వీడియో వైరల్ అయిన వెంటనే ప్రజలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. బాధితురాలి భర్త క్రూరత్వాన్ని అందరూ ఖండిస్తున్నారు. అయితే, భార్యాభర్తల మధ్య వివాదం దేనికి సంబంధించినదో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఈ సంఘటన గురించి పోలీసులు, స్థానికులు గానీ, ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కానీ ఈ సంఘటన గృహ హింసను గుర్తు చేస్తోంది. స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు బాధితురాలి భర్తను అరెస్ట్ చేసినట్టుగా తెలిసింది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సమాచారం.

## అన్నిచోట్ల రోజుకు 8 గంటల పని
### అక్కడ మాత్రం పని సమయం పెంపు




ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల ప్రజలకు పనిదినాలను తగ్గించాలనే డిమాండ్ పెరుగుతున్నాయి. దీనికి అనుగుణంగా ఇప్పటికే కొన్ని దేశాలు వారానికి పని రోజులు, గంటలను తగ్గించాయి.అయితే ఇండియాలో మాత్రం పరిస్థితులు దీనికి పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే ఏపీలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజూ పని గంటలకు గరిష్ఠంగా 10 గంటలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. గతంలో ఇది రోజుకు గరిష్ఠంగా 9 గంటలుగా ఉండేది. రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకే ఏపీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. దీనికి అనుగుణంగా లేబర్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇది పెట్టుబడిదారులతో పాటు ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా చూస్తున్నట్లు చెప్పారు. అలాగే గతంలో ఓవర్ టైమ్ త్రైమాసిక కాలానికి 75 గంటల వరకు మాత్రమే లేబర్ చట్టాల ప్రకారం అనుమతించబడింది. కానీ ఇప్పుడు దానిని 144 గంటలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి చట్టాలను రాష్ట్రంలో అమలుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ప్రస్తుతం మార్పులు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే నైట్ షిఫ్ట్ విషయంలో చట్టాలను మార్చటం ద్వారా మహిళలు పనిచేసేందుకు వీలు కల్పించటానికి ఏపీ క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ఎక్కువ పనిచేయటం వల్ల ఎక్కువ సంపాదించుకోవచ్చని మంత్రి చెప్పారు.ఇదిలా ఉండగా దీనిపై చాలా మంది వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. సీపీఐ స్టేట్ సెక్రటరీ రామకృష్ణ స్పందిస్తూ .. కూటని సర్కార్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల ఆసక్తికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ట్రేడ్ యూనియన్లు నిర్ణయించాయి.

## తెలంగాణలో పలు ప్రాంతాల్లో స్థానికుల
## ఫిర్యాదుతోరంగంలోకి హైడ్రా




తెలంగాణాలో ఆక్రమణలపై హైడ్రా కొరడా గులిపిస్తుంది. రసూల్?పురా జంక్షన్ లోని ప్యాట్నీ నాలాను ఆనుకుని నిర్మించిన ఆక్రమణలను హైడ్రా శుక్రవారం నేలమట్టం చేసింది. సుమారు150 మీటర్ల మేర ఉన్న మూడు బిల్డింగులు, మూడు షెడ్లను కూలగొట్టింది. ఒకప్పుడు నాలా 70 అడుగులు వెడల్పుతో ఉండేది. హస్మత్ పేటలో మొదలై 23 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. లహరి గ్రీన్స్ రోడ్, మహేంద్ర హిల్స్, జామియా మసీద్ రోడ్, ప్యాట్నీ ఏరియా నుంచి బుద్ధభవన్ మీదుగా సంజీవయ్య పార్కు నుంచి అశోక్ నగర్ నాలాలో కలిసి అక్కడి నుంచి మూసీలో వెళ్లి కలుస్తుంది.అయితే, ప్యాట్నీ వద్ద ఆక్రమణలతో 15 నుంచి 18 అడుగులకు కుంచించుకుపోయింది. దీంతో వర్షాలు కురిసినప్పుడు నీరంతా రోడ్లపైకి చేరుతోంది. 2.5 సెంటిమీటర్ల వాన పడితే చాలు కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. పాయిగ కాలనీ, ప్యాట్నీ కాంపౌండ్, ప్యాట్నీ కాలనీ, విమాననగర్, బీహెచ్ఈఎల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ లు మునిగిపోతున్నాయి. 20 నుంచి 30 ఏండ్లుగా ఈ సమస్య కొనసాగుతోంది. అయితే, కోర్టు కేసులు ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోలేకపోయారు. ఈ మధ్య సమస్య తీవ్రం కావడంతో ఆయా కాలనీలవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం కంటోన్మెంట్ బోర్డు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే నోటీసులు ఇవ్వకుండా కూల్చేయవచ్చని 'బుల్డోజర్' ?కేసులో సుప్రీం తీర్పు ఉండడంతో దాన్ని శుక్రవారం అమలు చేశారు. హైడ్రా యాక్షన్?తో ఈ ప్రాంతాల్లో ఉన్న దాదాపు 25 వేల కుటుంబాలకు తిప్పలు తప్పుతాయని అధికారులు చెబుతున్నారు. 15 రోజుల్లో రిటైనింగ్ వాల్?నిర్మించడంతో పాటు నాలా విస్తరణ పనులు మొదలుపెట్టనున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మొబైల్ చేతి ఇంట్లో షార్ట్ సర్క్యూట్
## యువకుడు సజీవ దహనం



ఓ యువకుడు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి సజీవ దహనం అయిన ఘటన శనివారం జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయి(27) అనే యువకుడు జగద్గిరిగుట్ట రింగ్ బస్తీ లో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటాడు. తల్లిదండ్రులు శనివారం ఉదయం గుడికి వెళ్లగా సాయి అనే యువకుడు ఇంటిదగ్గరే ఉన్నాడు. ఇంట్లో ఉన్నట్టుండి దట్టమైన పొగలు, మంటలు వస్తుండడంతో స్థానికులు సాయి తల్లిదండ్రులకు,పోలీసులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు, పోలీసులు ఇంటికి వచ్చి చూసే సరికి ఇల్లంతా పొగ వ్యాపించి ఉంది. సాయి మంటల్లో కాలి శవమై కనిపించాడు.అప్పటి వరకూ తమ కళ్లేదుటే ఉన్న కొడుకు శవమై కనిపించడంతో సాయి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఇంట్లో మొబైల్ ఛార్జింగ్ పెట్టి సాయి ఫోన్ మాట్లాడుతూ ఉండగా షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించి ఉండొచ్చనే అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీకి తరలించి జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా కోడెలను తరలించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి..



**వేములవాడలో గోవదశాలలు మూసివేయాలి: హిందూ సంఘాల ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.....**

**వేములవాడ జూన్ 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలో గోవదశాలకు అక్రమంగా కోడెలను తరలించిన విషయంలో చట్ట ప్రకారం కేవలం రెండు కోడెలను మాత్రమే నిన్నటి రోజున కాపాడుకోవడం జరిగిందనీ, మిగిలిన నాలుగు కోడెల విషయంలో పూర్తిగా అక్రమ రవాణా జరిగిందని గోవదశాలకు కోడెలు తెచ్చిన వ్యక్తులపై పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని పవిత్రమైన వేములవాడ పుణ్యక్షేత్రంలో గోవధశాలలు మూసివేయాలని వేములవాడ పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల సంతోష్ బాబు, గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, రేగుల రాజ్ కుమార్,మెరుగు లక్ష్మణ్, మైలారం శ్రీనివాస్,నందగిరి రాహుల్, కోరెపు వెంకటేష్,చిలువేరి పరుశరాం,బండి నరేష్,కిరణ్ హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

## వేములవాడ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు శూన్యం



**పాఠశాలల దోపిడీని అరికట్టాలి -పోతు అనిల్....**

**వేములవాడ జూన్ 07( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ లో ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ మొదలైందని బుక్స్ పేరుతో 5000/- నుండి 12000/-వేల వరకు మరియు ఫీజుల పేరుతో దోపిడీ మొదలు పెట్టిందిని విద్యాశాఖ మాత్రం ఇంకా నిద్రలోనే ఉన్నారుని ఇప్పటికైనా కలెక్టర్ ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి పర్మిషన్ మౌలిక వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలిని అమ్మకాల పన్నుల శాఖ వారు వెంటనే వేములవాడ పట్టణంలోని బుక్ సెల్లర్స్ తనిఖీ చేయాలిని వేములవాడ విద్యా అధికారి పట్టణంలో పుట్టగొడుగుల్ల వెలుస్తున్న పాఠశాలలు పర్మిషన్ లేకున్నా అడ్మిషన్స్ తీసుకుంటు అధిక డబ్బులను వసూలు చేస్తునరుని వెంటనే ప్రతి పాఠశాల లో విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యను విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలిని మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు మీరు కట్టే ప్రతి రూపాయికి పూర్తి సమాచారం అడగలని వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ అమ్ముతూ నిబంధనల కు విరుదంగా పాఠశాలలు నడుస్తున్నాయిని వాటి పై చర్యలు తీసుకోకపోతే బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామన్నారు.

## వేములవాడ బ్రాహ్మణ సత్ర నిర్మాణానికి 5లక్షల విరాళం అందజేత....



**వేములవాడ జూన్ 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, శంకరమఠం వెనుక నిర్మిస్తున్న నిర్మాణానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కీ.శే. మధు గుండయ్య జ్ఞాపకార్థం వారి భార్య మధులక్ష్మి కుమారులు డాక్టర్ మధు రాధాకిషన్ శర్మ మధు శ్రీనివాస్ శర్మ 5,00,000/- ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందించారు. వారికి వారి కుటుంబానికి బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం తరపున సత్రం నిర్వాహకులు, బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## 39వ డివిజన్ ను ఎస్సీ రిజర్వేషన్ చేయాలి



**దళిత ఐక్యవేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 7( మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 39వ డివిజన్ ను ఎస్సీ రిజర్వేషన్ చేయాలని కోరుతూ శనివారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాదిగ ,బేడ బుడగజంగాలు ,మాల కుల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటు అధికార యంత్రాంగం సుందరయ్య నగర్ అంబేద్కర్ నగర్ హరిజనవాడ గొల్లగూడెం కోమటిపల్లి నిమ్మల గూడెం ప్రాంతాన్ని కలిపి 39 వ డివిజన్ గా ఏర్పాటు చేశారని, డివిజన్లో మొత్తంగా చూసుకుంటే దళితులే ఎక్కువగా ఉన్నారని, ప్రధానంగా మాదిగ ,బేడ బుడగజంగాల ,మాల సామాజిక వర్గం ప్రజలు అత్యధిక ఓటర్లు ఉన్నారని, ప్రభుత్వం అధికార యంత్రాంగం ఈ డివిజన్ కు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అన్నారు ,దీని విషయమై డివిజన్ పరిధిలో ఉన్న దళితులం అందరం ఐక్యతగా మిగతా వర్గాలను కలుపుకొని సంతకాల సేకరణ చేపడతామని, మా ఆవేదన వినతిని సంబంధిత పాలకులకు కార్పొరేషన్ కమిషనర్ కు మరియు కలెక్టర్ కు లిఖితపూర్వకంగా అందజేస్తామని తెలిపారు ,ఎస్సీ రిజర్వుడుగా అధికారిక ప్రకటన వచ్చేంతవరకు దశల వారి నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు, కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి, ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,మాల కుల సంఘం నాయకులు మంచాల శ్రీనివాస్, మాదిగ కుల మండల నాయకులు కత్తి వెంకన్న ,కేసు పాక వెంకటేశ్వర్లు, కత్తి యోగేష్ ,తోకల వెంకటేశ్వర్లు, కత్తి తిరుపతిరావు ,బుడగ జంగాల నాయకులు సిరిగిరి రవి, పసుపులేటి నాగేశ్వరరావు ,మారయ్య ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారులి

## రాజన్న ఆలయ ఉద్యోగులకు డ్రెస్ కోడ్, ఐడి కార్డ్ అమలుపరచుటకు ఆలయ నిర్వహణ అధికారి కి వినతి పత్రం..



**వేములవాడ , జూన్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్,

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. టెంపుల్ లో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్స్ వెంటనే ప్రొవైడ్ చేయాలని చెప్పి విన్నవించడం జరిగింది ఎందుకనగా మరి ఈ డ్రెస్ కోడ్ లేకపోవడం వల్ల దళారులు కూడా చాలామంది తయారైనారు మరి దర్శనాలు చేపించుకుంటూ అందని కాడికి దోచుకుంటున్నారు కనుక రాజన్న ఆలయానికి వచ్చే ఆదాయం గన్ గండి పడకుండా ఉండాలంటే అందరికీ వెంటనే ఐడి కార్డ్స్ మరియు డ్రెస్ కూడా అమలు చేయాలని చెప్పి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు మొగిలి కరుణాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పీర్లపల్లి హరీష్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వంశీకృష్ణ తర్వాత టౌను యూత్ అధ్యక్షులు బండారి భాస్కర్ తదితరు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో సిద్ధార్థ్ ఎస్ జే (డిఓపి) ప్రియాంక వర్మ భూపతి రాజు దంపతులు..



**వేములవాడ , జూన్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వరస్వామివారిని శనివారం నాంది,ఉగ్రం సినిమాల డిఓపి (డైరెక్షన్ ఆఫ్ ఫోటోగ్రఫీ) సిద్ధార్థ్ ఎస్ జే - ప్రియాంక వర్మ భూపతి రాజు దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అర్చకులు మామిడిపెల్లి శరత్ కుమార్ నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్స్ తో మీ ముందుకు వస్తున్నట్లు చెప్పారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామం తన సొంత ప్రాంతమని వెల్లడించారు.

## బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక..ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్..



**మేడ్చల్ జిల్లా జూన్ 7 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** బక్రీద్ పండుగ సందర్భంగా శామీర్ పేట్ ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారని అఫ్జల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని అన్నారు. దైవ ఆజ్ఞ తో ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాం ను బలి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో దైవ మహిమ తో ఇబ్రాహీం అలైహిస్సలాం స్థానం లో ఒక దుంబ(గొర్రె) ప్రత్యక్ష మై బలి కావటం జరుగుతుందని , దాని మూలంగా ఆనవాయితీ గా బక్రీద్ పండుగ ను జరుపుకుంటారని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు తెలిపారు. ప్రార్థనల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్, మహ్మద్ యూసుఫ్, మతీన్, నజం, చాంద్ పాషా, మహబూబ్ జానీ,షఫీయోద్దిన్, మహ్మద్ ఇర్ఫాన్,ఇమ్తియాజ్ అహ్మద్, సమీయోద్దీన్, అరాఫత్, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్, అజ్మత్, షేక్ సాజిద్, ఉబేద్, మహ్మద్ ఇలియాస్, బాబా, ఆజం, షోయబ్, అక్రం, నసీర్ ఖాన్, ఖదీర్, సలీం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు .

## ఐఏఎస్ ఆఫీసర్ అలుగు వర్షిణి పై ఎస్సి ఎస్టి యాక్ట్ 1989 క్రింద కేసు పెట్టాలి..

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 7 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** ఎస్సి ఎస్టీ బిసి ముస్లిం ఫ్రంట్ చైర్మన్సానహుల్లా ఖాన్ కన్వీనర్ సి.యల్.యాదగిరి డిమాండ్.ప్రభుత్వ హాస్టల్స్ లో చదువు కుంటున్న పిల్లలతో టాయిలెట్లు కడిగించారు ఐ.ఏ.ఎస్, ఆఫీసర్ అలుగు వర్షిణి పై షెడ్యూల్డ్ కులాల హక్కుల చట్టం 1989 క్రింద కేసు నమోదు చేసి విచారణ వేగవంత%శీ% చేయాలని. ఎస్సి,ఎస్టీ,బిసి,ముస్లిం ఫ్రంట్,గద్దర్ అభిమానుల సంఘం,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ జజ్జనకకళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నవి ఐఏఎస్ ఎస్సిలను అవమానిచడమే కాకుండ సామాజిక అసహనాన్ని రెచ్చగొట్టారని మండి పడ్డారు.ఆమె వాఖ్యలు విద్యర్థుల మనోభా వాలు దెబ్బదిసే విధంగా,రెచ్చగొట్టే విదంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగ ణి%శీ%చాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టుతామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకుంటున్న పిల్లల పై అసభ్యకర మైన మాటలు మాట్లాడిన ఐఏఎస్ వర్షిణి పై ఛత్రినాక పోలీస్ స్టేషన్ లో మే 29న,జూన్ 2న,పిర్యాదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు కేసునమోదు చేయలేదు,అరెస్టు చేయలేదు. స్టేషన్ హౌజ్ ఆపిసర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి అని డిసిపి కి పిర్యాదు చేయడమైనది హెూంశాఖను కూడ చూస్తున్న ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి సమస్య తీవ్రతరం కాక ముందే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారి కళ్యాణ మహెూత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 7 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ హిల్స్ ఓల్డ్ అల్వాల్ కాలనీలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ సప్తమ (7వ) వార్షిక బ్రహ్మోత్సవ లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహెూత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అల్వాల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింగరావు,శ్రీనివాస్, రమేష్,కిరణ్ కుమార్, వెంకన్న,భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి,ప్రదీప్ రెడ్డి, రమేష్ కుమార్ కిషన్,దేవేందర్రావు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సురేందర్ రెడ్డి,పవన్, ప్రశాంత్ రెడ్డి,శరణగిరి, సురేష్,రేవంత్ రెడ్డి, దేవేందర్,వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 7 మన వార్త ప్రతినిధి అంతోని :** మచ్చ బొల్లారం డివిజన్ అల్వాల్ హిల్స్ సెయింట్ పాయిస్ స్కూల్ సమీపంలో రూ. 30.50 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే అల్వాల్ హిల్స్ కాలనీ వాసులు సెయింట్ పాయిస్ స్కూల్ నుండి శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు ఎల్ ఆకారం లో సీసీ రోడ్డును వేయించాలని, అల్వాల్ హిల్స్ రోడ్ నెంబర్ 15 నుండి దేవాలయం వరకు త్రాగునీరు పైపులైను వేయించాలని విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులకు తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింగరావు,శ్రీనివాస్, రమేష్,కిరణ్ కుమార్, వెంకన్న,భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి,ప్రదీప్ రెడ్డి, రమేష్ కుమార్ కిషన్,దేవేందర్రావు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్,ఢిల్లీ పరమేష్,శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సురేందర్ రెడ్డి,పవన్, ప్రశాంత్ రెడ్డి,శరణగిరి, సురేష్,రేవంత్ రెడ్డి, దేవేందర్,వెంకటేష్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చిన్న శంకరంపేట జూనియర్ (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో మత్స్యకార సంఘాల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన చాపలకొలనుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగనికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం చిన్న శంకరంపేట్ మండలం మదూర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చేపల కొలనుల నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూజిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనులలో పాల్గొనాలని, మండల అధికారుల వారి నిర్దిష్టమైన లక్ష్యాలు ద్వారా ఫిష్ పాండ్స్ పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టడం నీటి సంరక్షణ చర్యలు చేపట్టవచ్చు అని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఉత్సాహంగా పనిచేస్తూ భూమిలేని నిరుపేదకు ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హత పొందాలన్నారు ఉపాధి హామీ పథకం పనిచేసే దగ్గర తాగునీటి, ఇతర సౌకర్యం లు కల్పించడం జరిగిందన్నారు ఫిష్ పాండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేసుకున్నట్లయితే చేపల పెంపకంతో మత్స్యకార సంఘాలకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఏపీఓ రాజకుమార్, ప్రత్యేక అధికారి గీత మాలిక, పంచాయతీ కార్యదర్శి ప్రతిభ, పి ఏ గోపాల్, ఈసీ సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే మెరుగైన వైద్య సేవలు...



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చిన్న శంకరంపేట జూన్ 7 (మన వార్త వదవి నరేందర్)**

చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలనమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా తీసి సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల. పనితీరు, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన సీసీటీవీ కెమెరాల ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఇబ్బంది అందరూ కూడా సమయపాలన పాటిస్తున్నారని కలెక్టర్ చెప్పారువర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మందుల నిల్వలు సరిపడా ఉంచుకోవాలని ఆసుపత్రిలో రోగులపట్ల సమన్వయంత వ్యవహరించి చికిత్సలు అందించాలన్నారు. మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని ,ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగ



**నార్సింగి, జూన్ 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా శనివారం రోజు ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల లోని ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జామియా మస్జిద్ కమిటీ వారు మాట్లాడుతూ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, ఉపాధ్యక్షుడు ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఈద్గాహ్ వద్ద ఈద్ నమాజ్ కొరకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. బక్రీద్ పండగ త్యాగం, సహనం, ఐక్యతకు ప్రతీక అని, దైవ ప్రవక్త ఇబ్రాహీం త్యాగానికి గుర్తుగా జరుపుకునే బక్రీద్ పండుగ అని అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్ ఈద్గాహ్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన లలో పాల్గొని పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ ఆకాంక్షించారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**మల్యాల, జూన్ 07(మన వార్త ప్రతినిధి)**

త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినాన్ని శనివారం మల్యాల మండలంలోని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాల మధ్య అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయం మల్యాల బ్లాక్ ఆఫీస్ ప్రాంతంలో ఉన్న ఈద్గా వద్ద సామూహికంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని "ఈద్ ముబారక్" తెలియజేసుకున్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కోనేరు పూర్ణచందర్రావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 7. జూన్( మన వార్త ప్రతినిధి,)**

కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ ఆవరణలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కోనేరు కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బుగుల రవి గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి,కోనేరు ట్రస్ట్ చైర్మన్ లయన్ కోనేరు పూర్ణచందర్రావు (పెదబాబు)పాల్గొన్నారుఈ సందర్భంగా వారు నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న గుగుల రవిగౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి,పూల బొకేతో సత్కరించడం జరిగినదిఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ మేనేజర్ మల్సూర్,సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు,జీడి ఓదేలు తదితరులు పాల్గొన్నారు..

## రక్తదానం చేసి ఆపదలో ఆదుకున్న పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్



**మల్యాల, జూన్ 07(మన వార్త ప్రతినిధి)**

సామాజిక సేవతో పాటు ఆపదలో కూడా నేనున్నానంటూ ఓ వ్యక్తికి రక్తదానం చేసి ఆదుకున్నాడు మల్యాల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన గుండొజు రామచంద్రంకు రక్తం అవసరం కావడంతో మల్యాల బ్లడ్ డోనార్స్ ద్వారా సమాచారం అందుకున్న బోడ గోవర్ధన్ స్వచ్ఛంధంగా స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి రక్తదానం చేశాడు. దీంతో మల్యాల బ్లడ్ డోనర్స్ తో పాటు, పలువురు స్థానికులు ఆయనను అభినందించారు.


## ప్రభుత్వ బడులునిలబడాలి- చదువుల్లోఅంతరాలు పోవాలి




**చేగుంట జూన్ 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి అని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఈరోజు ఉదయం తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార జాతా రెండో విడత మెదక్ చేగుంట, వారికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)మెదక్ జిల్లా కమిటీ స్వాగతం పలికింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి చేగుంట పట్టణంలోని బస్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అంతరాలు లేని చదువులకై అందరం మాట్లాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చదువుల్లో మార్పు రావాలి. ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే కళాశాలలో, ఒకే యునివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర స్పందన వేదిక పనిచేస్తుందనీ అన్నారు. అధికాదాయ వర్గాలకు ఈ విధానము తమ ఆర్థిక హెూదాను (దర్జాను) చూపించుకోవడానికి బాగా ఉపకరిస్తుంది. మధ్యతరగతి తల్లిదండ్రులకు ప్రాణసంకటంగా మారి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చలేక, ప్రైవేటు ఫీజులతో అప్పులపాలవుతున్నారు. దిగువ తరగతి తల్లిదండ్రులు ప్రైవేటు దిక్కు చూడలేక, 77 ఏండ్ల స్వతంత్ర భారతములో మా బ్రతుకులు ఇంతేనని ప్రభుత్వబడులలో,కళాశాలల్లో యునివర్సిటీలలో తమ పిల్లలను చేర్చిస్తున్నారు. ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వము స్వాధీనము చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలుగా నిర్వహించాలి క్రమంగా అంతరాలు లేని బదులను అభివృద్ధి చేసి, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితులు కల్పించాలి. అంతరాలు లేని చదువులకై అందరూ మాట్లాడాలని, కార్యాచరణలోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి ఎస్ వి ఉపాధ్యక్షులు మంగ, దణమూర్తి,టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి , టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత,భీమ్లా నాయక్,సుధాకర్,కనకరాజు, యేసయ్య, భూషణం,శ్రీనివాస్, డాక్య, వాసురం, కేవీఆర్ నాయుడు, యాదయ్య, నర్సింలు, గణేష్, ప్రభాకర్, ప్రేమాకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు



★ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS)
హన్మకొండ జిల్లా
దండోరా

కందుకూరి సోమన్న మాదిగ
MSP రాష్ట్ర సీనియర్ నాయకులు
MRPS & MSP అనుబంధ సంఘల జిల్లా ఇంచార్జ్
సెల్ : 9866391485

తేది. 06-06-2025

సర్క్యూలర్

హనుమకొండ జిల్లా MRPS,MSP,MSF,VHPS, MEF,MMS,MYS,MLF,MJF,MKM,RTCMEF నాయకులకు సామాజిక ఉద్యమ నమస్కారాలు!

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మూడు దశాబ్దాల పోరాటంతో జాతి లక్ష్యమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకున్నాం. ఇటీవల కాళోజి కలక్షేత్రంలో జరిగిన MRPS మరియు అన్ని అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశంలో అన్నగారు ప్రకటించిన విధంగా భవిష్యత్తు ఉద్యమంగా దేశ స్థాయిలో అపరిష్కృతమైన సమస్యలను ఎజెండాగా చేసుకొని ఒక మహత్తర ఉద్యమానికి సిద్ధపడుదాం అని ప్రకటిస్తూ అందుకు నిర్మాణపరంగా మనకున్న అన్ని విభాగాల కమిటీలను పూర్తిచేయాలని పిలుపునిచ్చిన విషయం మనకు తెలిసిందే! కావున మన హనుమకొండ జిల్లాలో MRPS మరియు అన్ని అనుబంధ సంఘాల గ్రామ కమిటీలను, మండల కమిటీలను సంపూర్ణంగా పూర్తి చేయుటకు కార్యాచరణ ప్రకటిస్తూ 14 మండలాలకు ఇంచార్జీలను , కో-ఇంచార్జీలను నియమించడం జరుగుతుంది. నూతన కమిటీల బాధ్యులతో గ్రామ గ్రామాన MRPS 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా హోరెత్తిద్దాం. అందుకు ఈ క్షణం నుండే ప్రకటించిన నాయకులందరూ పనిలో ఉండాలని కోరుతున్నాం.

| క్రమ.సం. | మండలం. | ఇంచార్జీ. | కో- ఇంచార్జీ |
|---|---|---|---|
| 1. | హనుమకొండ | బొక్క రాజేష్ మాదిగ. | ఎర్ర రాము మాదిగ. |
| 2. | దామెర | గోవిందు రవికుమార్ మాదిగ. | సంఘాల భరత్ మాదిగ. |
| 3. | ఆత్మకూరు | మంద రవి మాదిగ. | నద్దునూరి రఘు కుమార్ మాదిగ. |
| 4. | శాయంపేట. | మామిడి భాస్కర్ మాదిగ. | తుడుం వెంకటేష్ మాదిగ |
| 5. | పరకాల. | అంకిళ్ళ రాజు మాదిగ. | సుంచు రజని కుమార్ మాదిగ. |
| 6. | నడికుడి. | సిలువేరు సంపత్ మాదిగ. | మేకల రవి మాదిగ. |
| 7. | కమలాపూర్. | శనిగారపు రవీందర్ మాదిగ. | ముత్యాల రమేష్ మాదిగ. |
| 8. | హసన్ పర్తి. | ఆరేపల్లి పవన్ మాదిగ. | రాజారపు బిక్షపతి మాదిగ. |
| 9. | ఎల్కతుర్తి. | అంబాల రవి మాదిగ. | అడ్డూరి అనిల్ మాదిగ. |
| 10. | భీమదేవరపల్లి. | రేనుకుంట్ల బిక్షపతి మాదిగ. | నాగిళ్ల చందర్ మాదిగ. |

**ఎల్కతుర్తి జూన్ 7( మన వార్త ప్రతినిధి )**

లి మందకృష్ణ అన్నకు పద్మశ్రీ అవార్డు పొందడం యావత్తు మాదిగ జాతికి దక్కినటువంటి గౌరవం. లి జిల్లా అధ్యక్షులు సుకుమార్, సురేందర్, ఇన్చార్జిలుగా వచ్చినటువంటి సోమన్న, సోమశేఖర్ ఆధ్వర్యంలో మండల ఇన్చార్జిలో నియమించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి )1994 లో స్థాపించి జులై 7కి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ సంవత్సరంలో అడుగుపెడుతున్నందుగాను ప్రతి మండలంలోని నూతన కమిటీని ఏర్పాటు కోసం, అలాగే గ్రామ గ్రామాన నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవాలని పద్మశ్రీ మందకృష్ణన్న ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాకు ఇన్చార్జిలుగా వచ్చినటువంటి కందుకూరి సోమన్న మాదిగ, చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ హనుమకొండ జిల్లాకు ఇన్చార్జిగా పద్మశ్రీ మందకృష్ణ అన్న ఆదేశాల మేరకు రావడం జరిగింది. దానితో పాటు ఎల్కతుర్తి మండలానికి నూతన కమిటీ ఏర్పాటు కోసం, మండలంలోని గ్రామాల నూతన కమిటీ ఏర్పాటు కోసం నూతనంగా ఇన్చార్జిలను నియమించడం జరిగింది. ఇన్చార్జ్ అంబాల రవి మాదిగ, కో ఇన్చార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ ఈ ఇద్దరిని హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, మరియు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ వీరి ఆధ్వర్యంలో ఇన్చార్జిని మరియు కో ఇన్చార్జి నియమించడం జరిగింది. 30 వసంతాలు పూర్తిచేసుకుని 31వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పద్మశ్రీ మందకృష్ణ అన్న ఎటువంటి ఆదేశాలు ఇచ్చిన తూచా తప్పకుండా పాటించాలని జిల్లాకు ఇన్చార్జులుగా వచ్చినటువంటి, మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..




**ఇల్లంతకుంట జూన్ 07 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రానికి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సిరిసిల్ల అశోక్ నీ శనివారం రోజున ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ,చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి రాజు,మాజీ సర్పంచ్ ఏలేటి మాధవరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బడుగు లింగం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట జూన్ 07 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పరపెల్లి కనుకవ్వ-భక్కయ్య కూతురు సాహితీ (మమత)-రాజు వివాహానికి శనివారం రోజున 10వేల రూపాయల విలువగల టేకు మంచాలని బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకి ఎల్లప్పుడూ పేదలకు అండగా బి టి ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. గ్రామాలలో యువకులు,సేవ ప్రతినిధులు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు కట్నపెల్లి రవీందర్ రెడ్డి,అనుమంతు శ్రీనివాస్ రెడ్డి,బిజుగా రంజిత్,నాయిని తిరుపతి,ఎములాడ.పోచవ్వ,గోళ్లపెల్లి చింటు,ఎలుక రవి,రామవ్వ,గున్నూ,శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

## ఘనంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవం



**చిన్న శంకరంపేట జూన్ 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండలం టి మాదాపూర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాల్లో భాగంగా నేడు అమ్మవారికి బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు, దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలను శాలువ మేమెంట్లతో సన్మానించారు, అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించుకోవడం జరిగిందని, అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని, దాతలు అందరికీ కూడా అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉంటూ వారంతా కూడా బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీసభ్యులతో పాటు గ్రామస్తులు దాతలు తదితరులు పాల్గొన్నారు,

## దాతర్ పల్లిలో బిజెపి సంకల్ప సభ కార్యక్రమం



**గజ్వేల్ జూన్ 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** బీజేపీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మరియు జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి, ఏర్పుల వెంకటరమణ ,ఉప్పల మధుసుధన్ ,మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ గారి కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, బారు చంద్రయ్య,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి,రామకంత్ ,మహెష్ చారి మరియు గ్రామ బుతు అధ్యక్షులు బాసు రాజు కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్ గౌడ్ మండల నాయకులు అనిల్,రాజు, వినోద్, శివప్రసాద్ , స్వామి, లక్ష్మణ్, చందు,శ్యాం కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, చందు,నగేష్, అరవింద్ రెడ్డి మరియు మండల ముఖ్య నాయకులు గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది

## అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**శంకరపట్నం:జూన్07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** త్యాగానికి ప్రతీక బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శంకరపట్నం మండలంలోని మొలంగూర్,కేశవపట్నం, తాడికల్,ఎరడపల్లి,కరీంపేట, కొత్తగట్టు తదితర గ్రామాలలో ఈద్గాల వద్ద ముస్లింలందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువులు బక్రీద్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యత,విశిష్టతను వివరించారు. ప్రార్థనల అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మస్జిద్ కమిటీ అధ్యక్షులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆబాది లో పోచమ్మ బోనాలు..



**జమ్మికుంట జూన్ 07(మన వార్త ప్రతినిధి)** మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ కేశవ సేవా కళాబృందం వారు కోలాటం తో, డప్పు చప్పులతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ నాయకులు ఆకుల రాజేందర్, రావికంటి సదాశివుడు, ఏగిత అశోక్, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం హనుమకొండ ఈద్గాని సందర్శించిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ జూన్ 07(మనవార్త ప్రతినిధి):**బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసీపీ నర్సింహా రావు, ఇన్స్ స్పెక్టర్ సతీష్, సీతారెడ్డి లు పాల్గొన్నారు.

## బేగంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నరసింహులు



**గజ్వేల్ జూన్ 07( మన వార్త ప్రతినిధి జీ మురళి)** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలిప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలిఅంకితభావంతో విధులు నిర్వహించాలిఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలిగంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలిసైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలిపోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారువర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి గారు మాట్లాడుతూ రిసెప్షనిస్ట్ ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు,రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, ఏఎస్ఐ ప్రేమ్ రాజ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## కంటాత్మకూర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో డా. అప్పయ్య



**హనుమకొండ జిల్లా జూన్ 07(మనవార్త ప్రతినిధి):**శనివారం హనుమకొండ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య సీసనల్ వ్యాధులపై రాయపర్తి పి హెచ్ సి పరిధిలో చేపట్టిన కార్యక్రమం లను,కంటాత్మకూర్ గ్రామంలో దోమలు నివారణ కుచేపట్టిన ఫీవర్ సర్వే మరియు స్ప్రే పనులను ఆకస్మికంగా పర్యవేక్షణ గావించారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడడం మూలానా గ్రామాల్లో పారిశుధ్య లోపాలు తదనంతరం వచ్చే సీసనల్ వ్యాధులు గురుంచి అప్రమత్తంగా వుండాలని డిఎంహెచ్వో ముందుగానే జిల్లా వ్యాప్తంగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను సబ్ సెంటర్, పి హెచ్ సి వారిగా జిల్లాలో ఎపిడమిక్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. రాయపర్తి పి హెచ్ సి పరిధిలో గల కంతత్మకూర్ గ్రామాన్ని సందర్శించి ఫీవర్ వ్యాధిగ్రస్తుల ఇళ్లను సందర్శించి తగు సూచనలు చేశారు. నీరు నిలువ వున్నప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించాలి అన్నారు. డ్రై డే ను పాటించాలని సూచించారు. ఇంటి చుట్టూ వాడి పడేసిన టైర్ లు,కుండలు చిప్పలు బోర్ల వేసి ఉంచాలని అన్నారు. లేకుంటే అలాంటి వాటిలోనే దోమలు గుడ్లు పెట్టి దోమల ఉత్పత్తికి ఆధారం అవుతుంది అన్నారు. మన ఇంటిలో నె పుట్టిన దోమ మనల్ని మరియు పక్కింటి వారిని కుట్టే అవకాశం ఉంటుందని కావున ప్రజలు జాగ్రత్తగా కలిసి కట్టుగా ఉంటే దోమలు పుట్టకుండా కుట్టకుండ తద్వారా దెంగి మరియు మలేరియా నివారించవచ్చని అన్నారు. అత్యవసర సమయం కొ 108 అంబులెన్సు లను ఉపయిగించుకొని ప్రభుత్వ దావఖన ల ల్లో వైద్యం పొందాలని అన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం ఉత్తమమని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యధికారిని డాక్టర్ దివ్య, డాక్టర్ మాధవి సూపర్ వైశర్ లు హెల్త్ అసిస్టెంట్ లు ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు: పొలాస నరేందర్.....



**వేములవాడ జూన్ 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకునే పవిత్ర పర్వదినాలలో బక్రీద్ ఒకటి. త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పోలాస నరేందర్ ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగకు మహత్తరమైన సందేశం ఉంది. ఇది మనిషిలోని మనోబలాన్ని, విశ్వాసాన్ని పరీక్షించే పర్వదినం. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో జాలి, దయ, కరుణ పుట్టించేలా ఉంటుంది అన్నారు. ఇస్లాం పాఠాలు మనకు సోదరభావం, సమైక్యత, ప్రేమ, సహనం వంటి విలువల్ని నేర్పుతాయి. ప్రవక్త మహ్మద్ సందేశాలను అనుసరిస్తూ, బక్రీద్ పండుగను మత భేదాలు మరిచి, సామరస్యంతో జరుపుకోవాలని కోరుతున్నాను అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, దేవునిపై అపార విశ్వాసంతో, సన్మార్గాన్ని అనుసరిస్తూ ముందుకెళ్లాలని ప్రతి ఒక్కరికీ నా ఆకాంక్ష అన్నారు. పేదల పట్ల కరుణ చూపుతూ, సామాజిక న్యాయం మరియు మానవీయ విలువల్ని పరిరక్షించేందుకు బక్రీద్ ఉత్తమ సందేశాన్ని ఇస్తుంది. ఈ పవిత్ర రోజున, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ప్రకటన విడుదల చేశారు.


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా**

**హనుమకొండ జూన్ 07(మనవార్త ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణ పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధారావత్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు మంచి రోజులు ఉన్నందున జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు 9వ తేదీ నాటికి ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో సామూహిక ముగ్గులు 9 వ తారీకున అన్ని ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు హౌసింగ్ పీడీ ప్రకటనలో వివరించారు.

## జిల్లా సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ...




**జిల్లా సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయండి..**

**బోయిన్పల్లి జూన్ 07 ( మన వార్త ప్రతినిధి )** శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ,14,15,16, తేదీలలో మూడు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. రాజకీయ శిక్షణ , తరగతుల ముఖ్య ఉద్దేశం రాబోయే రోజుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజాకర్షక వ్యతిరేక విధానాల వ్యతిరేకతను ఎండగట్టడానికి , పోరాటాలకు వేదికగా జిల్లా నాయకులకు ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహద పడతాయిఅని భావిస్తూ, ఈ రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని ప్రజానీకం, వ్యాపార వర్గాలు, బిజినెస్ దారులు, కాంట్రాక్టర్ లు మీ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు రామంచా అశోక్, కుడుకల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై అంజయ్యకు సన్మానం




**వేములవాడ జూన్ 07 ( మన వార్త ప్రతినిధి)**
చందుర్తి ఎస్ఐగా పనిచేసే వేములవాడ రూరల్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై బి, అంజయ్య ను శనివారం చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు లు శాలువాతో సన్మానించారు, చందుర్తి మండలం లో ఆరు మాసాలు ఎస్సైగా పనిచేసే శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్ తేజ చారి ఉన్నారు.

## పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల పోస్టర్ ఆవిష్కరణ




**ఇల్లంతకుంట జూన్ 07 ( మన వార్త ప్రతినిధి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రొఫెసర్ జయశంకర్ మన ఊరు మనబడి బడిబాట కార్యక్రమం ప్రారంభించి 2024 25 పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించారని దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట మండలంలోనే 570 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవడం జరిగింది 500 కి పైన మార్కులు సాధించిన దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అపార అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన డిజిటల్ క్లాసుల నిర్వహణ అత్యాధునికమైన కంప్యూటర్ ల్యాబ్ మరియు సైన్స్ ల్యాబ్ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని గ్రామంలోని పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాల కి పంపాలని ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల లే మేలు అని అన్నారు పిల్లల బంగారు భవిష్యత్తుకి బాటలు వేద్దాం అని అన్నాడు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి సార్,శ్రీను నాయక్ సార్,సురేష్ సార్,సంజీవ్ సర్,ఆనంద్ సార్,శ్రవణ్ సర్,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



-రాజీ మార్గంమే రాజ మార్గం...
-సీఐ రామకృష్ణ గౌడ్...

**జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి):**
ఈ నెల 14న హుజరాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుందన్నారు. ఇది వివాదాలను రాజి మార్గంలో పరిష్కరించడానికి రాజ మార్గం అని సూచించారు. దీనిలో క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ చాలన్, భూ తగాదా, సివిల్ కేసులు పరిష్కరించబడతాయన్నారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్? అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలు ఆలోచించుకొవాళ్ళన్నారు. చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఒకే కుటుంబాకి చెందిన వారు ఒకే గ్రామంలో,పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు



**జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ కేశవపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు, హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ సాయిని రవి, మార్కెట్ వైస్ చైర్మన్ సత్తిష్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కుమ్మరి శ్యామ్, 15వ వార్డ్ నాయకులు పాతకాల అనిల్,సతీష్, సుధాకర్, ప్రణయ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు..



**జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి):**
ఉర్సు ఉత్సవాలలో భాగంగా చాదర్ గుల్ కార్యక్రమం భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హాజరత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లా అలై దర్గాలో శనివారం సాయంత్రం గుసుల్ కార్యక్రమం తర్వాత దర్గా కమిటీ ఆధ్వర్యంలో చాదర్ గుల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన చాదర్లను దర్గాలోని సమాధులకు ప్రత్యేకంగా అలంకరించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాత్రి ముఖ్య గట్టమైన సందల్ షరీఫ్ ( గందలేపనం) ను మొల్లపల్లి,పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుంచి భక్తుల మేళా తాళాల మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో సందల్ ను ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చి భక్తి శ్రద్ధలతో సమాధులకు ఆలరింపజేశారు. రాష్ట్ర మినిమం వెజ్ మాజీ అధ్యక్షుడు అల్ హజ్ బాబర్ సలీం పాషా, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ కరీం, తౌఫిక్ హుస్సేన్, జమాల్ అష్రఫ్, నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోహన్నగారి రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ జూన్ 07( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు పూజిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం వారి స్వగృహంలో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఆధ్వర్యంలో మోహన్నగారి రాజు పూజిత దంపతులకు శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ మోహన్నగారి రాజుకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మోహన గారి రాజు పూజిత దంపతులకు ముక్కోటి దేవతల అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి, కప్ప భాస్కర్ ,అరుణ్,వాసవి క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, సిరిపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.